ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.03.2024 సమయం: 0705 గంటలు

ముఖ్యాంశాలు

1. దబాయించడం, వేధించడం కాంగ్రెస్ ఏనాటి నుంచో అనుసరిస్తున్న సంస్కృతి అని బిజెపి సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోది ఆరోపించారు.
2. మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టులు వాతావరణహితంగా, శక్తివంతంగా ఉండేలా కృషి సాగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇంజనీరింగ్ అధికారులను కోరారు.
3. పాలస్తీనాలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ఆమోదం తెలిపారు.
4. మాడ్రిడ్‌లో జరుగుతున్న మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో టోర్నమెంట్‌లో నిన్న భారత ఏస్ షట్లర్ పీవీ సింధు మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది.

--------

PM

దబాయించడం, వేధించడం కాంగ్రెస్ ఏనాటి నుంచో అనుసరిస్తున్న సంస్కృతి అని ప్రధానమంత్రి నరేంద్రమోది ఆరోపించారు. న్యాయవ్యవస్థ నిజాయితీని ప్రశ్నించే చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ... న్యాయవాదుల బృందం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ కు రాసిన లేఖను సామాజిక మాధ్యమంలో ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఐదు దశాబ్దాల కిందట కాంగ్రెస్ నిబద్ధతతో కూడిన న్యాయవ్యవస్థ కావాలని తెలిపిందని, అంటే

అటువంటి న్యాయవ్యవస్థ దేశం కోసం కాకుండా, తమ స్వార్థం కోసం కావాలనుకున్నదని నరేంద్రమోది అన్నారు. అందుకే 140 కోట్ల మంది భారతీయులు ఆ పార్టీని తిరస్కరించడంలో వింతేమిలేదని అన్నారు.

ఎన్.ఎస్.డి.

**President**

మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టులు వాతావరణహితంగా, శక్తివంతంగా ఉండేలా కృషి సాగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇంజనీరింగ్ అధికారులను కోరారు. రాష్ట్రపతి భవన్లో తమను కలిసిన కేంద్ర ప్రజా పనుల శాఖకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో మాట్లాడుతూ భవనాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం పటిష్టంగా, శక్తిమంతంగా, సుస్థిరంగా, పర్యావరణ హితంగా ఉండాలని అన్నారు. ఇంజనీర్లు తమ విధి నిర్వహణలో వినూత్నమైన విధానాలు అవలంబించాలని, దానివల్ల ఎటువంటి తక్షణ సవాళ్ళనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్రపతి తెలిపారు. యువ ఇంజనీర్లు  పాత పద్ధతులను విడనాడి పరస్పర సహకారం, దూరదృష్టి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగ పద్ధతులను అనుసరించాలని సూచించారు. కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, రోబోట్స్ వంటి వినూత్న సాంకేతిక పరిజ్ఞానం సంప్రదాయ ఆలోచన విధానాన్ని మారుస్తున్నట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.

ఎన్.ఎస్.డి.

**PALESTINE- NEW GOVT**

పాలస్తీనాలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ఆమోదం తెలిపారు. 23 మంది మంత్రులతో కూడిన కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి ప్రధానమంత్రి మహమ్మద్ ముస్తఫా నాయకత్వం వహిస్తారు. ఆయన విదేశాంగ మంత్రిగా కూడా వ్యవహరిస్తారు. ముస్తఫా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు తమ సంసిద్ధతను తెలియచేసినట్లు  అధికారిక పాలస్తీనియన్

వార్తా సంస్థ WAFA తెలిపింది. కాగా ప్రభుత్వం ఏర్పాటుకు అధ్యక్షుడు అనుమతి మంజూరు చేశారు. గాజాలో తక్షణ కాల్పుల విరమణ, ఇజ్రాయెల్ పూర్తిగా ఉపసంహరించుకోవడం మొదటి జాతీయ ప్రాధాన్యత అని - ముస్తఫా తెలిపారు. వెస్ట్ బ్యాంక్ , గాజా స్ట్రిప్‌లోని సంస్థలను సంస్కరించడం , ఏకం చేయడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ముస్తఫా చెప్పారు. కొత్త ప్రభుత్వం - వచ్చే ఆదివారం అధ్యక్షుడు అబ్బాస్ సమక్షంలో అధికార స్వీకార ప్రమాణం చేస్తుంది.

- ఎస్ ఎస్ డి

**REV. 2ND PHASE NOTIFICATION**

లోక్‌సభకు రెండో విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ నిన్న జారీ అయింది. ఈ దశలో ఔటర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గంలోని మిగిలిన భాగంతో పాటు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఔటర్ మణిపూర్ నియోజక వర్గంలోని కొంత భాగానికి తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి. కేరళలో 20, కర్ణాటకలో 14, రాజస్థాన్‌లో 13, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ఎనిమిది, మధ్యప్రదేశ్‌లో ఏడు, అస్సాం, బీహార్‌లో ఐదు, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్‌లో మూడు, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌లలో ఒక్కో స్థానంలో చొప్పున, రెండో దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 4వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. పోలింగ్ ఏప్రిల్ 26న జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్ మినహా అన్ని రాష్ట్రాలు  కేంద్ర పాలిత ప్రాంతాలలో నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 5వ తేదీన జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్లో, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 6వ తేదీన జరుగుతుంది.

- ఎస్ ఎస్ డి

**REV. MUKHTAR ANSARI- DIED**

గ్యాంగ్‌స్టర్‌గా మారిన రాజకీయ నాయకుడు ముఖ్తార్ అన్సారీ నిన్న రాత్రి ఉత్తరప్రదేశ్‌లోని బందా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. అతడిని ఉంచిన జిల్లా జైలులో స్పృహ తప్పి పడిపోగా ఆసుపత్రిలో చేర్చారు. అన్సారీ మృతితో ఉత్తరప్రదేశ్ అంతటా

సీఆర్‌పీసీ సెక్షన్ 144 కింద నిషేధాజ్ఞలు విధించినట్లు రాష్ట్ర డీజీపీ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఘాజీపూర్, మౌ, వారణాసి, తూర్పు యూపీ ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. గత వారం ముఖ్తార్ న్యాయవాది సరైన వైద్య పరీక్షలను కోరుతూ బారాబంకిలోని కోర్టులో ఒక దరఖాస్తును సమర్పించారు. అతను ప్రస్తుతం ఉన్న బండా జైలు సిబ్బంది ఆయనకు 'స్లో పాయిజనింగ్' ఇస్తున్నారని ఆరోపించారు. ముఖ్తార్ అన్సారీ పై 60కి పైగా క్రిమినల్ కేసులు నమోదయి ఉన్నాయి. 2005 నుండి అతను కస్టడీలో ఉన్నాడు. బహుజన్ సమాజ్ పార్టీ (BSP) అభ్యర్థిగా రెండుసార్లు ఎన్నికల్లో కూడా పోటీ చేశాడు.

- ఎన్ ఎస్ డి

**గుడ్ ఫ్రైడే**

ఈరోజు గుడ్ ఫ్రైడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యేసు క్రీస్తు త్యాగాన్ని ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు. శాంతి, కరుణ సందేశాలతో పాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఏనాటికీ ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు తమ సందేశాల్లో పేర్కొన్నారు.

**NTA-JEE Mains**

ఈ సంవత్సరం జేఈఈ మెయిన్స్ రెండవ సెషన్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షా కేంద్ర నగర సమాచారం తెలిపే అడ్వాన్స్ ఇంటిమేషన్ స్లిప్ నునేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎంటీఏ జారీ చేసింది. జేఈఈ మెయిన్స్ ఏప్రిల్ 4 నుంచి 12 వరకు దేశం లోని 319 నగరాల్లో జరగనుంది. దేశం వెలుపల కూడా 22 నగరాల్లో ఈ పరీక్ష జరుగుతుంది.ప్రతిరోజు రెండు షిఫ్టుల్లో పరీక్ష ఉంటుంది.మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. 12వ తేదీన మాత్రం ఉదయం షిఫ్ట్ మాత్రమే ఉంటుంది.

- ఎన్.ఎస్.డి.

NT. BADMINTON- MADRID OPEN

మాడ్రిడ్‌లో జరుగుతున్న మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో టోర్నమెంట్‌లో నిన్న భారత ఏస్ షట్లర్ పీవీ సింధు మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. ఆమె వరుస గేమ్‌లలో తైవాన్ షట్లర్ పై. హువాంగ్‌పై 21-14, 21-12 స్కోరుతో సునాయాసంగా నెగ్గింది. క్వార్టర్ ఫైనల్స్ లో సింధు - థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిదా కతేథాంగ్‌తో తలపడుతుంది.
పురుషుల డబుల్స్ లో భారత జంట ధృవ్ కపిల , M. R. అర్జున్ కూడా వరుస గేమ్‌లలో స్కాటిష్ జంట C. గ్రిమ్లీ, M. గ్రిమ్లీపై 21-17, 21-19 స్కోరుతో విజయం సాధించి, క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించారు. వీరు తదుపరి గేమ్‌లో మలేషియాకు చెందిన జె. ఆరిఫ్, ఆర్.కె.యాప్ తో తలపడతారు.
మహిళల డబుల్స్ లో అశ్విని పొన్నప్ప, తనీషా క్రాస్టో ఆస్ట్రేలియా జంట టిఫనీ హో, గ్రోన్యా సోమర్‌విల్లేపై 21-14, 21-8 స్కోరుతో విజయం సాధించారు.

ఎన్ ఎస్ డి

**PM LAWYERS LETTER**

Prime Minister Narendra Modi today alleged that to browbeat and bully others is vintage Congress culture. In a social media post referring to the letter written by a group of lawyers to Chief Justice of India DY Chandrachud expressing concern over attempts to undermine the judiciary's integrity, Mr Modi said five decades ago, Congress had called for a committed judiciary. He claimed that Congress wants commitment from others for their selfish interests but desists from any commitment towards the nation. He said that it is no wonder that 140 crore Indians are rejecting them.
Prominent lawyers including Harish Salve, Manan Kumar Mishra, and Pinky Anand have written to the Chief Justice of India. In the letter, they alleged that a vested interest group is trying to pressure the judiciary, influence judicial process and defame courts on the basis of frivolous logic and stale political agendas. They said their pressure tactics are obvious in political cases, particularly those involving political figures accused of corruption.
Prime Minister Narendra Modi has alleged that to browbeat and bully others is vintage Congress culture. In a social media post, referring to the letter written by a group of lawyers to Chief Justice of India DY Chandrachud expressing concern over attempts to undermine the judiciary's integrity, Mr Modi said five decades ago, Congress had called for a committed judiciary. He claimed that Congress wants commitment from others for their selfish interests but desists from any commitment towards the nation. He said that

it is no wonder that 140 crore Indians are rejecting them. Meanwhile, Congress President Mallikarjun Kharge said that it is not proper form for the Prime Minister to comment on country's judiciary. Responding to Prime Minister Narendra Modi's remarks on judiciary, Mr Kharge said India's institutions are the property of India's people. He stressed that Congress party helped build and nurture these institutions. In the letter written to the Chief Justice of India, prominent lawyers including Harish Salve, Manan Kumar Mishra, and Pinky Anand have alleged that a vested interest group is trying to pressure the judiciary, influence judicial process and defame courts on the basis of frivolous logic and stale political agendas. They said their pressure tactics are obvious in political cases, particularly those involving political figures accused of corruption.

**President Droupadi Murmu**

President Droupadi Murmu has emphasized that the infrastructure and construction projects should be made climate-friendly and energy-efficient. Addressing a group of Assistant Executive Engineers of CPWD at Rashtrapati Bhavan yesterday, the President said, the buildings, roads and other infrastructure should be sustainable, energy-efficient and environment-friendly. She added that the engineers should be innovative in their approach so that they can effectively deal with emerging challenges.

**REV. NTA-JEE MAINS**

National Testing Agency (NTA) has issued advance intimation slip for the allotment of examination city to the applicants who are appearing for the second session of the JEE Mains exam this year. The session two of the Joint Entrance Examination (JEE) Mains is scheduled to be conducted from 4$^{th}$ of April to 12$^{th}$ of April at various centres across three **hundred** nineteen cities throughout the country including twenty two cities outside India. The exams will be held in two shifts each day. The first shift will be held from 9 AM to 12 noon and the second shift will be held from 3 PM to 6 PM in the evening. However, the exam which is scheduled to be held on 12$^{th}$ of April will be conducted in the morning shift only. The candidates can check and download their examination city through NTA's website using their application number and date of birth. The agency in a statement also noted that this examination city intimation slip cannot be used as the admit card by the candidates. It said, this is the advance information for the allotment of the city where the examination centre will be located.

**NT. BADMINTON- MADRID OPEN**

In Badminton, ace Indian shuttler PV Sindhu has advanced to the Women’s singles quarter-finals of Madrid Spain Masters tournament in Madrid today. She registered a

comfortable win over Taiwanese player Y. Huang in straight games, 21-14, 21-12. **Sindhu will face Supanida Katethong of Thailand in the Quarterfinals.** In Men's Doubles, Indian pair of Dhruv Kapila and M. R. Arjun also entered into quarters with an impressive triumph over Scottish duo C. Grimley and M. Grimley in straight games 21-17, 21-19. **The will meet J. Arif and R. K. Yap of Malaysia in their next game.**

**In Women'S Doubles, star duo of Ashwini Ponnappa and Tanisha Crasto defeated the Australian pair of Tiffany Ho and Gronya Somerville 21-14, 21-8, while in Mixed Doubles, another Indian pair of N Sikki Reddy and B Sumeet Reddy beat Allison Lee and Presley Smith of US in a tight match, 22-20, 21-18.**

**<><><> VARIOUS SOURCES/0042 HRS**

**PALESTINE- NEW GOVT**

In Palestine, President Mahmoud Abbas approved the formation of a new government today. The newly elected government, which consists of 23 Ministers, will be led by Prime Minister Mohammad Mustafa. He will also serve as the foreign minister. According to the official Palestinian news agency, WAFA, Mr. Mustafa presented the government's work program and the proposed formation list to President. Accordingly, the President issued granted confidence to the 19th government of the country. The new cabinet will also include a State Minister for Relief Affairs.

Mustafa said in a cabinet statement addressed to Abbas that the first national priority is an immediate ceasefire in Gaza and a complete Israeli withdrawal from the enclave, in addition to allowing humanitarian aid to enter in large quantities and reaching all areas, WAFA reported. The government will also work on reforming and unifying institutions in the West Bank and Gaza Strip, it added.

The new government will take the constitutional oath before President Abbas next Sunday.

**<><><> VARIOUS SOURCES/0420 HRS**

**REV. MUKHTAR ANSARI- DIED**

Jailed gangster-turned-politician, Mukhtar Ansari has died due to cardiac arrest at the Banda Medical College Hospital in Uttar Pradesh tonight. He was admitted to the hospital earlier in the day after his condition allegedly deteriorated when he fainted inside the district jail where he was lodged.

UP DGP Prashant Kumar said that prohibitory orders under CrPC Section 144 were imposed across UP following Ansari's death. Security has been tightened in UP's

Ghazipur, Mau, Varanasi and other districts in the eastern UP region as a precautionary measure. Last week Mukhtar’s lawyer had moved an application before a court in Barabanki seeking proper medical examination, alleging that ‘slow poisoning’ was being administered to him by Banda prison staff where he was presently lodged.

The five-time MLA from eastern UP's Mau was involved in the property business and was also involved in more than 60 criminal cases in UP and in many other places. He was in custody since 2005. **He contested elections twice as Bahujan Samaj Party (BSP) candidate.**

**<><><> VARIOUS SOURCES/0319 HRS**